క్లుప్తంగా

వైభవంగా మావుళ్లమ్మ ఉత్సవాలు

భీమవరం(ప్రకాశం చౌక్): శ్రీ మావుళ్లమ్మ అమ్మవారి 59 వార్షికోత్సవ మహోత్సవాల్లో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు పాలా రామారావు దిరుసుమల్రు వారితో అన్నమాచార్య కీర్తనలు, 4 గంటలకు శ్రీ తులసీమాత భగవద్గీత ప్రచార పీఠం అల్లిపల్లి ఖమ్మం వారితో భగవద్గీత ప్రవచనాలు, సాయంత్రం 5 గంటలకు నాట్యాచారిణి ప్రభావతి పైడిరాజు నిర్వహణలో భీమవరం వారితో కూచిపూడి జానపద నృత్యాలు, రాత్రి 8 గంటలకు మోహన్ ఆర్కెస్ట్రా భీమవరం వారితో సినీ సంగీత విభావరి అలరించాయి. ఈ కార్యక్రమంలో నీరుల్లికూరగాయ పండ్లు వర్తక సంఘం, అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారి ఉత్సవాల్లో నేడు

శ్రీ మావుళ్లమ్మ అమ్మవారి 59 వార్షికోత్సవాల్లో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు భజన, 4 గంటలకు భగవద్గీత ప్రవచనాలు, సాయంత్రం 5 గంటలకు కూచిపూడి జానపద నృత్యాలు, 7 గంటలకు కురుక్షేత్రం కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలి

పాలకోడేరు: జగనన్న లే అవుట్లలో ఇళ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేలా సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులు చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ డీఈ బి.వెంకటరమణ అన్నారు. మండలంలోని కోరుకొల్లు, కొండేపూడి గ్రామాల్లో జగనన్న లేఅవుట్లను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో లబ్ధిదారులతో మాట్లాడారు. ఆప్షన్-3 కింద ఇంటి నిర్మాణాలు చేయించుకునేవారు తమ వివరాలను ఇంజినీరింగ్ సహాయకులకు అందించాలన్నారు. కాంట్రాక్టర్లతో మాట్లాడి ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేయించేలా చర్యలు తీసుకుంటానన్నారు. కోరుకొల్లు జగనన్న కాలనీలో పూర్తయిన విద్యుద్దీకరణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ మంతెన యోగీంద్రబాబు, తహసీల్దార్ ఎస్కే హుస్సేన్, గృహ నిర్మాణ శాఖ ఏఈ బీవీ నర్సింహరావు, పంచాయతీ కార్యదర్శి శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.

వీఆర్వో దాసుకు సత్కారం

ఉండి: రిపబ్లిక్‌డే సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ వీఆర్వోగా అవార్డు అందుకున్న పెదపుల్లేరు వీఆర్వో సవరపు దాసును గ్రామస్తులు శనివారం సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న భూహక్కు, భూరక్ష కార్యక్రమంలో భాగంగా రీసర్వే పైలెట్ ప్రాజెక్టు కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా అవార్డు అందుకున్నందుకు వీఆర్వోను గ్రామ ప్రజలు, పెద్దలు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా సత్కరించి ఆయన సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రాయి రావులమ్మ, గుల్ల అప్పన్న, కలిదిండి సుబ్బతాతరాజు, ఎడ్ల సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా జిల్లా కో-ఇన్‌చార్జి పాటూరి శ్రీనివాసదొరబాబు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా చలో ఢిల్లీ

సాక్షి, భీమవరం: దేశంలో అదానీ కంపెనీ మోసాలతో దేశ ప్రతిష్ట పాతాళానికి దిగజారిందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.ఉమామహేశ్వరరావు ఆందోళన వ్యక్త చేశారు. శనివారం సీఐటీయూ జిల్లా కౌన్సిల్ సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జెఎన్‌వీ గోపాలన్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సీఐటీయూ అఖిల భారత మహాసభ పిలుపులో భాగంగా ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ, కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని దీనికి నిరసనగానే ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్ మాట్లాడుతూ ఈ నెల 16న జిల్లా సదస్సు, కరపత్రాలు ద్వారా ఇంటింటికి ప్రచారం, గ్రూప్ మీటింగ్స్, మోటర్ సైకిల్ యాత్రలు వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళతామన్నారు. ఈ సమావేశంలో బి.వాసుదేవరావు, పీవీ ప్రతాప్, కర్రి నాగేశ్వరరావు, ఎస్.రంగారావు, డి.కల్యాణి, అజయ్ కుమారి, డి.జ్యోతి, అల్లూరి అరుణ్, ఎం.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మండలానికో అంబేడ్కర్ భవనం నిర్మించాలి

ఉండి: ప్రతి మండలంలో అంబేద్కర్ భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ చెప్పారు. శనివారం ఉండిలో ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన జొన్నల వజ్రంను మండల ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా కలసి రాజ్యాధికారం వైపు పయనించాలన్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయిలో మాలమహానాడు కమిటీలను నియామకం చేస్తామన్నారు. శాఖ మండలాధ్యక్షుడు చిగురుపాటి రాజేష్, రాష్ట్ర కార్యదర్శి సంధి జయరాజు, జిల్లా కార్యదర్శులు చిల్లి రాజ్‌కుమార్, కోలాటి ప్రసాదరావు, నాయకులు పిట్టా వినోద్‌కుమార్, గొర్ల గోపి, పెనుమల్ల చందుబాబు, నన్నేటి నాగరాజు, నేతల సాల్మన్‌రాజు పాల్గొన్నారు.

తాగునీటిని సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్


పదమటిపాలెంలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్


తోలేరులో వేద ఆశీర్వచనం అందుకుంటున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

వీరవాసరం: తాగునీటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని భీమవరం ఎమ్మెల్యే గంధి శ్రీనివాస్ అన్నారు. తోలేరు పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. పడమటిపాలెంలో మూడు గ్రామలకు ఉపయోగపడే విధంగా తోలేరు గ్రామానికి చెందిన సూర్యమిత్ర ఎగ్జిమ్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత యిర్రింకి సూర్యారావు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన ఆర్వో మినరల్ వాటర్ ఫిల్టర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పుట్టిన గ్రామంలో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆదాయం తప్ప ఆరోగ్యం గురించి పట్టించుకోలేని ప్రస్తుతం పరిస్థితులలో పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. దీనిలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ గ్రామానికి గోదావరి నుంచి పైపుల ద్వారా నేరుగా గ్రామాలకు వాటర్ గ్రిడ్ పథకం ద్వారా తాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. వీరవాసరం మండలంలో ఫేజ్-1,2 కలిపి మొత్తం రూ.22 కోట్లతో తాగునీరు అందించేందుకు నిధులు కేటాయించామన్నారు. అనంతరం తోలేరు గ్రామంలో శివాలయాన్ని సందర్శించి ప్రత్యే పూజలు చేశారు. రూ.5 లక్షలతో సీసీ డ్రెయిన, ఉత్తరపాలెంలో రూ.3 లక్షలతో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాన చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యమిత్ర అధినేత యిర్రింకి సూర్యరావు, సర్పంచి వేండ్ర లీలావెంకకృష్ణ, ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని, ఉపసర్పంచ్ భోగిరెడ్డి శ్రీనివాసరావు, వీరవాసరం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గొలగాని సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ గ్రామాధ్యక్షుడు వీరవల్లి శ్రీరాములు, పొలమూరి బులి రాజు, కోటిపల్లి బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మానుకొండ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

రుద్రేశ్వర స్వామికి ఎమ్మెల్యే పూజలు

సమాజంలోని ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక భావనలను పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. తోలేరులో వేంచేసియున్న శ్రీరుద్రేశ్వర స్వామివారి ఆలయాన్ని శనివారం ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో నూతనంగా నిర్మించిన నవగ్రహాల మండపాన్ని ప్రత్యేకం సందర్శించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ కమిటీ ఎమ్మెల్యేకు స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడూరి ఓంకారం, భోగిరెడ్డి శ్రీనివాస్, వేండ్ర లీలాకృష్ణ, వీరవల్లి చంద్రశేఖర్, మానుకొండ ప్రదీప్‌కుమార్, కోటిపల్లి సత్యనారాయణ, నూకల కనకారావు, నాగరాజు శ్రీనివాసరాజు, గొలగాని సత్యనారాయణ, కోటిపల్లి బాబు, కడలి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం, ప్రజల మధ్య వారధులుగా నిలవాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

కాళ్ల: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా నిలిచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం సాధించే దిశగా ముందుకు సాగాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మండలంలో జువ్వలపాలెం, పెదఅమిరం గ్రామాలలో వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో శనివారం వేర్వేరుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పీవీఎల్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని కితాబు ఇచ్చారు. రాష్ట్రంలో వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి కోట్లాది రూపాయలను పేదలకు సంక్షేమ పథకాల రూపంలో అందిస్తున్నారని చెప్పారు. అంతేకాకుండా ప్రభుత్వ పథకాలు ప్రజలకు నేరుగా తీసుకెళ్లాలనే సంకల్పంతో వలంటీర్లతో పాటు సచివాలయ కన్వీనర్లు, గృహసారథులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. వలంటీర్లు చేస్తున్న సేవ వల్లే ప్రత్యేక గుర్తింపు వచ్చిందని అభినందించారు. వలంటరీ వ్యవస్థ తీసుకువచ్చి సంఘంలో వలంటీర్లకు ప్రత్యేక గౌరవం ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు అండగా నిలబడాలని కోరారు. వలంటీర్లు సచివాలయ కన్వీనర్లు గృహసారథులు సమన్వయంతో ముందుకు వెళ్లి ప్రతి పథకం వైఎస్ జగన్ ఇస్తున్నారని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. పాదయాత్రలో పేదల కష్టాలను నేరుగా చూసిన వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన అనంతరం పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికీ వెళుతుంటే ప్రజలు ఎదురువచ్చి హారతులు పడుతున్నారంటే ఆ గొప్పతనం సీఎం వైఎస్ జగన్ తీసుకువచ్చిన వలంటీర్ల వ్యవస్థకే దక్కుతుందన్నారు. వలంటీర్ వ్యవస్థ వచ్చిన తర్వాత పింఛను లబ్ధిదారులు ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. గతంలో మాదిరిగా పంచాయతీ కార్యాలయం వద్ద పింఛన్ కోసం ఎదురుచూడకుండా నేరుగా ఇంటి వద్దకు వచ్చి పింఛన్లు అందిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి నేరుగా తీసుకెళ్లేందుకే వలంటీర్లతో పాటు గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లను నియమించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దమ్మున్న నాయకుడని, ఆయనకు అండగా నిలబడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందించిన ఘనత ఒక్క ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా పరిపాలన చేస్తూ ప్రతి పేదవాడి గుండెల్లో వైఎస్ జగన్ సుస్థిరస్థానం సంపాదించుకున్నారన్నారు. విద్యకు పెద్దపీట వేస్తూ, ప్రతి రైతును ఆదుకుంటూ, ప్రతి మహిళకు ఆర్థిక భరోసా కలిస్తూ అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్నారని స్పష్టం చేశారు. వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా సర్పంచుల చాంబర్ అధ్యక్షుడు కొలుకులూరి ధర్మరాజు, జెడ్పీటీసీ సభ్యులు పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, మండల కన్వీనర్ గణేశ్న రాంబాబు, కలవపూడి కోపల్లె సొసైటీల అధ్యక్షుడు పెనుమత్స ప్రసాదరాజు, వేగేశ్న జయరామకృష్ణంరాజు, మన్నే నాగరాజు, వీరమల్లు బోసు, రుద్రరాజు రామకృష్ణంరాజు, వేగేశ్న విజయరామరాజు, జవ్వాది సత్యనారాయణ మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

సాక్షి, భీమవరం: స్థానిక ఇండస్ట్రియల్ ఏరియాలో ని132/33 కేవీ ఈహెచ్‌టీ గ్రిడ్ విద్యుత్ కేంద్రంలో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీర్ అహ్మద్‌ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికారణంగా భీమవరం పట్టణం, రూరల్, వీరవాసరం మండలాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు సహకరించాలని అహ్మద్‌ఖాన్ కోరారు.

భవన నిర్మాణ కార్మికులు నమోదు చేయించుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న శివనాగమల్లేశ్వరరావు

సాక్షి, భీమవరం: వైఎస్సార్ బీమా పథకంలో నమోదు చేయించుకున్న భవన, ఇతర నిర్మాణరంగ కార్మికులు ఏపీ భవన నిర్మాణ, ఇతర నిర్మాణ రంగబోర్డులో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కాశీ శివనాగమల్లేశ్వరరావు చెప్పారు. శనివారం భీమవరం 34వ వార్డు సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంటింట్లు, వలంటీర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీ భవన నిర్మాణ, ఇతర నిర్మాణ రంగ బోర్డులో నమోదు చేయించుకోడానికి అవసరమైన దరఖాస్తులు వలంటీర్ల వద్ద అందుబాటులో ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని శివనాగమల్లేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో నరసాపురం అసిస్టెంట్ కమిషనర్ ఎ.లక్ష్మి, వలంటీర్లు పాల్గొన్నారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

ఉండి: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. ఎన్నార్పీ అగ్రహారం బీసీ కాలనీకి చెందిన రాగోలు కృష్ణ శనివారం బైక్‌పై భీమవరం వెళ్లాడు. పనుల అనంతరం సాయంత్రం తిరిగి గ్రామానికి వస్తూ హైవే నుంచి గ్రామంలోకి మలుపు తిరుగుతుండగా, గుర్తు తెలియని వాహనం ఢీకొని ఆగకుండా వెళ్లిపోయింది. దీంతో తీవ్రగాయాలపాలైన కృష్ణను స్థానికులు, కుటుంబ సభ్యులు వెంటనే భీమవరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న సీఐ గీతాకృష్ణ, ఎస్సై కె.గంగాధరరావు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం వివరాలపై ఆరా తీశారు. అయితే ఈ ప్రమాదంపై తమకు ఫిర్యాదు ఏమీ అందలేదని ఎస్సై తెలిపారు.

పేకాట శిబిరాలపై దాడి

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం పేకాట శిబిరాలపై పోలీసులు దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. గొల్లవానితిప్పలో పేకాట శిబిరంపై దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.18,720 నగదు, నరసింహపురంలో పేకాట శిబిరంపై దాడి చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.6,400 నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసున్నారు. వీటిపై హెచ్‌సీ పి.మహేశ్వరరావు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

8 నుంచి కొండాలమ్మ ఉత్సవాలు

పెనుగొండ: స్థానిక నగరేశ్వర స్వామి కాలనీలోని కొండాలమ్మ ఆలయం తృతీయ వార్షికోత్సవం ఈ నెల 8 నుంచి నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు శనివారం విలేకరులకు చెప్పారు. ఉత్సవాల సందర్భంగా అమ్మవారి కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహిస్తామన్నారు.

కళా రంగాల్లో ఆణిముత్యం కళాతపస్వి


కె.విశ్వనాథ్ సంతాప సభ నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం(ప్రకాశంచౌక్): కళాతపస్వి కే విశ్వనాథ్ సంతాప సభ కిరాణా మర్చంట్ అసోసియేషన్ భవనంలో శ్రీవిజ్ఞానవేదిక, వివిధ అసోసియేషన్‌లతో నిర్వహించారు. ముందుగా విశ్వనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాహితవేత్త శ్రీనివాస భారతి సాహితీ సమితి అధ్యక్షుడు డాక్టర్ ఎస్వీవీ రాజాగోపాల చార్యులు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు లలిత కళలు కనుమరుగవుతున్న తరుణంలో దర్శకులు కె.విశ్వనాథ్ తన చిత్రాల ద్వారా వాటిని పునరుద్ధరించారన్నారు. త్యాగరాజ భక్త సభ ఉపాధ్యక్షులు గమని రాజు, సభ్యులు చెరుకువాడ వెంకట్రామయ్య, రంగసాయి మాట్లాడుతూ సంగీత సాహిత్య సమ్మేళనంతో అతి సామాన్యునికి సైతం అర్థం చేసుకునే సంభాషణలతో కె.విశ్వనాథ్ తీసిన చిత్రాలు యుగాంతం వరకు నిలిచిపోతాయని, ముఖ్యంగా శంకరాభరణం ఒక కళాఖండమని అన్నారు. అఖిల భారత శోభన బాబు సేవా సమితి సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాస రావు, చైతన్య భారతి సభ్యులు పేరిచర్ల లక్ష్మణవర్మ, రామరాజ భూషణ్ సాహిత్య పరిషత్ సభ్యులు చుక్కన శ్రీ, భీమవరం ఏరియా ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ నాయకులు రామాయణం శివ, వీర వెంకట సత్యనారాయణ, గంటా గణేష్, గంటా సుందర్ కుమార్, కలిగొట్ల గోపాలశర్మ, ప్రజానాట్య మండలి సభ్యులు చాన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో వరల్డ్ క్యాన్సర్ డే


3 కే రన్ నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం(ప్రకాశం చౌక్): క్యాన్సర్ అంటే మరణం కాదని, క్యాన్సర్‌కు చికిత్స ఉందని భీమవరం హాస్పటల్ ఎండీ డాక్టర్ గోపాలరాజు అన్నారు. వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా ఒమేగా భీమవరం హాస్పటల్ అధ్వర్యంలో 3కే రన్ నిర్వహించారు. ముందుగా హాస్పటల్ నుంచి డీఎన్నార్ కళాశాల క్రీడా మైదానం వరకు 3కే రన్ నిర్వహించారు. డాక్టర్ గోపాలరాజు, ఒమేగా హాస్పటల్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ దార హరీష్, మెడికల్ అంకాలజిస్ట్ నల్లం శ్రీకాంత్, డాక్టర్ కంతేటి ఆదిత్య పవన్ కుమార్ మాట్లాడుతూ వ్యాధి పట్ల అవగాహన పెంపొదించుకుని మెరుగైన వైద్యం తీసుకుంటే క్యాన్సర్‌ను జయంచవచ్చని అన్నారు. డీఎన్నార్ కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు), లయన్స్ క్లబ్ సభ్యులు, ఎస్ఆర్ కేఆర్ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ఉమెన్ ఎంపవర్ మెంట్ విద్యార్థులు పాల్గొన్నారు.

మెస్ చార్జీలను పెంచాలని నిరసన

సాక్షి, భీమవరం: నిత్యావసర సరకులు మార్కెట్ ధరలకు అనుగుణంగా హాస్టల్స్ మెస్ చార్జీలను పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.వాసు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పోలీస్ బొమ్మ సెంటర్ వద్ద భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఖాళీ కంచాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ కార్యదర్శి టి.ప్రసాద్, జి.శ్రీను, గణేష్, దేవేంద్ర పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి


భీమవరంలో మాట్లాడుతున్న జడ్జి శ్రీసత్యాదేవి

సాక్షి, భీమవరం: స్థానిక కోర్టు హాల్లో ఈ నెల 11న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌లో మోటార్ వాహన ప్రమాద బీమా, శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ కంపెనీ, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన కేసులు రాజీ చేసే దిశగా ప్రయత్నించాలని భీమవరం మూడో అదనపు జిల్లా జడ్జి పి.శ్రీసత్యాదేవి అన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో అధికారులు, న్యాయవాదులతో జడ్జి శ్రీసత్యాదేవి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి శ్రీసత్యాదేవి మాట్లాడుతూ ప్రమాద బీమా కేసుల్లో సంభందిత ఇన్సూరెన్స్ కంపెనీల నుంచి పిటిషనర్స్‌కు తక్కువ సమయంలో నష్ట పరిహారాన్ని చెల్లించడానికి జాతీయ లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవాలన్నారు. లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశం కక్షిదరులకు అర్థమయ్యే విధంగా చెప్పాలన్నారు. చెక్‌బౌన్స్ కేసులపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇరువర్గాల కక్షిదారులను సమన్వయపర్చి తక్కువ సమయంలో సమన్యాయం పొందేలా న్యాయవాదులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మల సత్యనారాయణ, టి.వెంకట లక్ష్మి, విఘ్నేష్, స్టేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్స్ పాల్గొన్నారు.

7న వాహనాల వేలం

ఆకివీడు: స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఈ నెల 7న రెండు టీవీఎస్ మోపెడ్స్ వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ రామారావు శనివారం చెప్పారు. ఎస్ఈబీ విజయవాడ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాల్ని వేలం వేస్తున్నామన్నారు. వేలంలో పాల్గొనేవారు డిపాజిట్ చెల్లించాలని సూచించారు. అధిక ధరకు పాడుకున్న వారికి వాహనం అందజేస్తామని, వెంటనే పాట సొమ్ము చెల్లించాలని ఆయన పేర్కొన్నారు.

వైభవంగా ధ్వజారోహణ


పెదఅమిరం జైన్ దేవాలయంలో ధ్వజారోహణలో పాల్గొన్న జైన్ ప్రముఖులు

కాళ్ల: పెదఅమిరంలో వేంచేసియున్న భగవాన్ శ్రీఆదినాథ్ శ్వేతాంబర జైన్ దేవాలయం ధ్వజారోహణ కార్యక్రమం శనివారం వైభవంగా నిర్వహించారు. 2015 సంవత్సరంలో ఆలయ పునప్రతిష్ట జరిగినప్పటి నుంచి ప్రతి ఏటా మాఘమాసం శుక్ల చతుర్దశి నాడు ఆదినాథ్ భగవాన్, కలికుండ్ పారసనాథ్, నాకోడా పారసనాథ్ భగవాన్ల ధ్వజారోహణ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధాన మూలవిరాట్ ఆదినాథ్ భగవాన్ ధ్వజని భీమవరం ఏస్కే స్టేషనరీ అధినేత మహేంద్ర కుమార్ జైన్ కుటుంబీకులతో పాటు మరో రెండు ధ్వజలను మరో రెండు కుటుంబాల వారు ధ్వజారోహణం చేశారు. ధ్వజారోహణ కార్యక్రమాన్ని పూజా కార్యక్రమాలతో నిర్వహిస్తున్నామని దేవాలయ అధ్యక్షుడు మహేంద్ర కబదీ, కార్యదర్శి వినోద్ జైన్ తెలిపారు. పూజా కార్యక్రమాలను జైన్ పూజ విధికారక్ వికేష్ జైన్, మహావీర్ కబదీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర కుమార్ జైన్, సోహన్ రాజ్ బంసాలి, పారస్మల్ వజావత్, ప్రకాష్ చోప్రా, దినేష్ జైన్, చంపాలాల్ జైన్, ప్రజ్వల్ జైన్, ప్రసన్న దేవి జైన్, సవితా దేవి, సురేష్ జైన్, అల్లు శ్రీనివాస్ లతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

స్థిరాస్తి వేలం ప్రకటన

మహారాజశ్రీ భీమవరం 1st Additional Junior Civil Judge Court భీమవరం వారు ది.15.02.2023 సం॥ తేదీన ఉదయం 10.30 ని॥లకు నిర్వహించు స్థిరాస్తి వేలము ప్రకటన వివరములు.

E.P.No.10/2021, in O.S.No/164/2007,
Between :Kalisetti Venkatarao - (D.H.R.)
Vs
Kunuku Venkata Durgarao - (J.D.R)

E.P.SCHEDULE : West Godavari District, Palakoderu Mandal, Veeravasaram Sub-Registry area, Pennada Gram Panchayat, Pennada Village, an extent of Ac.0.05 cents of site in R.S.No.269/2 and a Tiled house therein bearing Door Number is 6-94, is bounded by:-
East : Road,
West : Vacant site of Kandi Ramanna.
South : Tiled house of Kandi Paidayya.
North : R.C.C.Roofed building of Kunuku Venkateswara Rao.
(with all easementary rights)
DHR Value is Rs. 80,000/-
Ameena Value is Rs. 1,30,000/-
Test Warrent Value Rs. 7.50.000/-

మద్దాల హరిశ్చంద్రుడు
భీమవరం
భీమవరం :

మావుళ్లమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి


శ్రీమావుళ్లమ్మ సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి సీహెచ్ మానవేంద్రనాథ్‌రాయ్

భీమవరం(ప్రకాశం చౌక్): శ్రీమావుళ్లమ్మ అమ్మవారిని శనివారం హైకోర్టు న్యాయమూర్తి సీహెచ్ మానవేంద్రనాథ్ రాయ్ దర్శించుకున్నారు. ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనను ఆలయ అధికారులు, ధర్మకర్తలు ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటం అందజేశారు. ఆలయ సహాయ కమిషనర్ యర్రంశెట్టి భద్రాజీ, ధర్మకర్తలు పాల్గొన్నారు. అలాగే హౌసింగ్ బోర్డు కాలనీ శ్రీపద్మావతి వేంకటేశ్వరస్వామి వారిని హైకోర్టు న్యాయమూర్తి సీహెచ్.మానవేంద్రనాథ్‌రాయ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కంతేటి వెంకట్రాజు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అందరూ ఇళ్లు నిర్మించుకోవడమే లక్ష్యం

- లబ్ధిదారులకు నేడు అవగాహన కార్యక్రమం
- తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణంపై చైతన్యం


కుప్పనపూడి శివారు తాళ్లకోడులోని జగనన్న కాలనీ

ఆకివీడు: జగనన్న లే అవుట్లలో స్థలాలు పొందిన లబ్ధిదారులు ప్రతి ఒక్కరూ ఇళ్ల నిర్మాణం ప్రారంభించేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకుంటున్నారు. మండలంలోని కుప్పనపూడి శివారు తాళ్లకోడులో జగనన్న కాలనీలో అత్యధికంగా 3,600 మందికి ఇళ్ల స్థలాల్ని పంపిణీ చేశారు. అంతేకాక ఇంటి నిర్మాణం కోసం రూ.1.80 లక్షల ఆర్థిక సహాయం అందజేయడంతో ఇళ్ల నిర్మాణానికి 50 శాతం సుమారు 1600 మంది లబ్ధిదారులు ముందుకు వచ్చారు. వీరితో పాటు మిగిలిన లబ్ధిదారుల ఇళ్లు నిర్మించేందుకు కాంట్రాక్టర్లను సమీకరించారు. లబ్ధిదారులు సుమారు రూ.35 వేలు చెల్లిస్తే, ప్రభుత్వం ఇచ్చే సహాయంతో కలిపి మొత్తం రూ.2.15 లక్షలతో ఇళ్లు నిర్మించుకునే అవకాశం కలిపించారు. తక్కువ ఖర్చుతో ఇళ్లు నిర్మించుకునేందుకు మరో అవకాశం కల్పిస్తూ డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు కాంట్రాక్టర్లను ఒప్పించారు. లబ్ధిదారులు ముందుకు వచ్చేలా వారిలో అవగాహన కల్పించేందుకు ఆదివారం తాళ్లకోడులోని జగనన్న కాలనీలో అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. లబ్ధిదారులు సమావేశానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. తక్కువ ఖర్చుతో ఇళ్ల నిర్మాణం ఏవిధంగా చేపట్టనున్నారో కార్యక్రమంలో వివరించనున్నారు.

కాలనీలో మౌలిక సదుపాయాలు

తాళ్లకోడు కాలనీతో పాటు పలు కాలనీల్లో రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. ఇళ్ల నిర్మాణం కోసం నీటి సౌకర్యం కల్పించారు. పైప్‌లైన్ల విస్తరణ పనులు చేపట్టారు. జగనన్న కాలనీలో విద్యుత్ సదుపాయానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. తాళ్లకోడులోని కాలనీలో రూ.3.20 కోట్ల వ్యయంతో విద్యుత్ లైన్లు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు పూర్తి కాగా, సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు పీవీఎల్ భూమి పూజ చేశారు. త్వరలో నిర్మాణ పనులు చేపట్టనున్నారు.

రూ.2.15 లక్షలకే సొంత ఇల్లు

లబ్ధిదారులు అవగాహన సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని హౌసింగ్ డీఈ పెన్మెత్స శివరామరాజు కోరారు. ఈ కార్యక్రమానికి డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, ఎంపీపీ కఠారి జయలక్ష్మి హాజరవుతారని చెప్పారు.